RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 153 | జులై 04 శనివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 153 | July 04 Saturday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


బీఆర్ఎస్ హయాం అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం: మంత్రి జూపల్లికి హరీశ్‌రావు బహిరంగ లేఖ 2

# బీఆర్ఎస్ హయాంలో రూ. 8.21 లక్షల కోట్ల అప్పులు

## : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజం




**హైదరాబాద్ జనసంఘర్షణ**

గత కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రంపై అక్షరాలా రూ. 8,21,651 కోట్ల అప్పులు, బకాయిల భారాన్ని మిగిల్చారని భట్టి విక్రమార్క స్పష్టమైన లెక్కలను బయటపెట్టారు. ఈ అడ్డగోలు అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, తాము అధికారంలోకి వచ్చాక ఎంతో శ్రమతో ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరిస్తూ ఇప్పటివరకు రూ. 2.08 లక్షల కోట్లు చెల్లించామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో 10 శాతం వడ్డీకి కూడా అప్పులు తెచ్చారని, తాము తీసుకున్న చర్యల వల్ల కట్టాల్సిన వడ్డీ భారం రూ. 34 వేల కోట్ల నుంచి రూ. 11 వేల కోట్లకు తగ్గిందని వివరించారు. గతంలో మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్‌రావు, కేటీఆర్‌లు అప్పులను తక్కువ చేసి చూపేందుకు బుకాయింపులు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు, తప్పులపై మాజీ సీఎం కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేస్తూ, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, వసతులు కల్పించడంలో

➤ మిగతా 2వ పేజీలో..

# రాబోయే మూడు రోజులు వానలు



**విశాఖపట్నం జనసంఘర్షణ**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రాబోయే మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని, ఇది రానున్న రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే సూచనలు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, దక్షిణ, మధ్య తెలంగాణ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వానలు పడవచ్చు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ,

➤ మిగతా 2వ పేజీలో..

# గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ కలకలం

## జైష్-ఎ-మహ్మద్ ముఠా గుట్టురట్టు

**అహ్మదాబాద్ జనసంఘర్షణ**

గుజరాత్‌లో భారీ ఉగ్రవాద నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు నిషేధిత ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ వేసిన ముఠా కుట్రను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) భగ్నం చేసింది. గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన అధికారులు ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్, నవ్‌సారితో పాటు మధ్యప్రదేశ్‌లోని దేవాస్ ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. పట్టుబడిన నిందితులను అహ్మద్ గాజీవాలా, ఇబ్రహీం ఘూఘా, ముదస్సిర్ గాజీవాలా, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్ దౌవా, మహ్మద్ అఫిరీన్ పాలన్‌పురి, మహ్మద్ అబ్దుల్ సాఫ్దీ, బిలాల్ దురానీ ఘూఘాగా అధికారులు గుర్తించారు. అరెస్టయిన వారిలో ముగ్గురికి సిద్ధ్‌పూర్, చిఖ్లీ ప్రాంతాల్లోని మతపరమైన విద్యాసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు

➤ మిగతా 2వ పేజీలో..

# అమాంతం పెరిగిన పసిడి ధరలు

## మళ్లీ రూ.1.50 లక్షలు దాటిన తులం బంగారం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

గత కొద్దిరోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో ఒక్కసారిగా భారీగా పుంజుకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో గురువారం పది గ్రాముల మేలిమి బంగారం (24 క్యారెట్లు) ధర రూ. 3,300 మేర పెరిగి మళ్లీ రూ. 1,50,800 మార్కుకు చేరుకుంది. అంతకుముందు రోజు ఈ ధర రూ. 1,47,500గా నమోదైంది. పసిడి బాటలోనే వెండి కూడా పరుగు తీసింది. కిలో వెండి ధర ఏకంగా రూ. 5,000 పెరిగి రూ. 2,45,000 స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఔన్స్ బంగారం ధర ఒకే రోజులో 57 డాలర్లు లాభపడి 4,181 డాలర్లకు

➤ మిగతా 2వ పేజీలో..

# అమర్‌నాథ్ యాత్రికులకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**ఐదు కీలక సంకల్పాలు చేపట్టాలని పిలుపు**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

అమర్‌నాథ్ పవిత్ర యాత్రను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర యాత్రలో పాల్గొనడం ఒక 'గొప్ప భాగ్యం' అని అభివర్ణించిన ఆయన, భక్తులంతా భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో ఈ ప్రయాణాన్ని సాగించాలని కోరారు. ఈ మేరకు శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ప్రధాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. బాబా బర్ఫానీ మంచు లింగాన్ని

➤ మిగతా 2వ పేజీలో..

# పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం

## లోయలో పడ్డ బస్సు, 40 మంది ప్రయాణికుల దుర్మరణం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో అత్యంత ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సామర్థ్యానికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సు నియంత్రణ కోల్పోయి లోయలో పడిపోవడంతో 40 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్‌లోని షేరానీ జిల్లా పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున ఈ విషాద

➤ మిగతా 2వ పేజీలో..

# బీఆర్ఎస్ హయాంలో రూ. 8.21 లక్షల కోట్ల అప్పులు

**మొదటిపేజీ తరువాయి..** గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సింగరేణి సంస్థను కూడా నష్టాల్లోకి నెట్టిందని విమర్శించారు. సింగరేణిలో గత ప్రభుత్వ కాలంలో జరిగిన అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు మానుకోవాలని, లేదంటే ఊరుకునేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** ఘటన జరిగింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధికారులు, రెస్క్యూ సిబ్బంది, పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం ప్రక్రియ కోసం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద రోడ్డు ప్రమాదాల్లో ఇది ఒకటిగా అధికారులు పేర్కొన్నారు. కాగా, మార్గమధ్యంలో సాంకేతిక లోపం కారణంగా మరో బస్సు నిలిచిపోవడంతో, ఆ బస్సులోని ప్రయాణికులను కూడా ఇదే బస్సులోకి ఎక్కించారని విచారణలో తేలింది. వాస్తవానికి ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరినప్పటికీ, అదనపు ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లే బస్సు పూర్తిగా నిండిపోయి ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదానికి గల పూర్తి సాంకేతిక కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు జరుపుతున్నారు.

## స్వాధీనం చేసుకున్న విమానం వేలం: దేశంలోనే తొలిసారిగా ఈడీ సంచలన నిర్ణయం

దేశంలోనే మొదటిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుణ) తాము స్వాధీనం చేసుకున్న ఒక విమానాన్ని ఈ-వేలం (జు-ూాబష్ఱశీఅ) ద్వారా విజయవంతంగా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ పరిధిలో జప్తు చేసిన 'హాకర్ 800' అనే విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ (మీుజ) ద్వారా ఆన్‌లైన్ వేలం నిర్వహించగా, అది రూ.3 కోట్లకు అమ్ముడుపోయింది. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని అవలంబించి, ఒక విమానాన్ని వేలం వేయడం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం విశేషం.

ఈ 'హాకర్ 800' విమానం ఫాల్కన్ పోంజీ స్కామ్ ప్రధాన నిందితుడైన అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో నిందితుడు రూ.792 కోట్ల భారీ మోసానికి పాల్పడినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. కేసు విచారణలో భాగంగా ఈ ఏడాది మార్చి 7న ఈడీ అధికారులు ఈ విమానాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి, పీఎంఎల్ఏ (ూవీూు) అడ్జుడికేటింగ్ అథారిటీ ముందస్తు అనుమతితో దీనిని వేలానికి ఉంచారు.

వేలం ద్వారా వచ్చిన రూ.3 కోట్ల సొమ్మును ఈ స్కామ్‌లో నష్టపోయిన బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. జప్తు చేసిన ఆస్తుల విక్రయంలో పూర్తి పారదర్శకత, పోటీ వాతావరణాన్ని తీసుకురావడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు ఈ డిజిటల్ వేలం విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈడీ అధికారులు

# రాబోయే మూడు రోజులు వానలు

**మొదటిపేజీ తరువాయి..** పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన జిల్లాల్లో కూడా అక్కడక్కడా వాతావరణం మేఘావృతమై ఉండి, తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే వీలుంది. ఈ పీరియడ్‌లో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు సూచించారు.

# గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ కలకలం

**మొదటిపేజీ తరువాయి..** దర్యాప్తులో తేలింది. నిందితులంతా జైష్-ఎ-మహ్మద్ తరఫున చురుగ్గా పనిచేస్తూ, గుజరాత్ అంతటా తమ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ప్రణాళికలు రచించినట్లు అధికారులు నిర్ధారించారు. స్థానిక యువతను బ్రెయిన్‌వాష్ చేసి ఉగ్రవాద కార్యకలాపాల్లోకి రిక్రూట్ చేసుకోవడమే వీరి ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి భారీ ఎత్తున డిజిటల్ పరికరాలు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఏటీఎస్ అధికారులు, వారిపై ఉగ్రవాద నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేశారు. ఈ ముఠాకు దేశవ్యాప్తంగా ఉన్న ఇతర లింకులపై ప్రస్తుతం లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

## బీఆర్ఎస్ హయాం అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం: మంత్రి జూపల్లికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖతో పాటు గతంలో అసెంబ్లీలో తాము చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్‌బీఐ (=దీ×) అధికారిక గణాంకాలు సహా పలు కీలక ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీతో తెచ్చిన రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని, ఈ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సందర్భాన్ని బట్టి అప్పుల అంకెలను మారుస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి పేర్కొనగా.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి ఈ అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు లేఖలో లెక్కలతో సహా వివరించారు. అంతేకాకుండా, 2026 మార్చి 18న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపించారు. తాము పంపిన అధికారిక ఆధారాలను పరిశీలించి వాస్తవాలు తెలుసుకోవాలని, ఇప్పటికైనా అప్పుల అంశంలో బుకాయింపులు, అసత్య ప్రచారాలు మానుకోవాలని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు.

# అమాంతం పెరిగిన పసిడి ధరలు

**మొదటిపేజీ తరువాయి..** చేరుకోగా, వెండి ఔన్స్ 2.44 శాతం పెరిగి 62.45 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇటీవల గరిష్ఠ స్థాయిల నుంచి దాదాపు 10 శాతం మేర ధరలు పతనం కావడంతో, రాబోయే రోజుల్లో పసిడి రేట్లు మరింత తగ్గుతాయనే అంచనాలతో చాలా మంది వినియోగదారులు తమ వద్ద ఉన్న బంగారాన్ని విక్రయించారు. అయితే అంతర్జాతీయంగా చోటుచేసుకున్న తాజా ఆర్థిక పరిణామాలు బంగారం డిమాండ్‌కు మళ్లీ ఊతమిచ్చాయి. అమెరికాలో వడ్డీ రేట్ల పెంపుపై ఉన్న ఆందోళనలు తొలగిపోవడం, గ్లోబల్ మార్కెట్‌లో డాలర్ విలువ క్షీణించడం ఇందుకు ప్రధాన కారణాలని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికాలో ఇటీవల విడుదలైన నాన్-ఫామ్ పేరోల్ డేటా అంచనాల కంటే తక్కువగా నమోదు కావడం, అలాగే ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తోందంటూ యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ కెవిన్ వార్ష్ ఇచ్చిన సానుకూల సంకేతాలతో ఇన్వెస్టర్లు మళ్లీ సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపారు. కాగా, జూలై 8న వెలువడనున్న ఫెడ్ సమావేశ వివరాలు (ఫెడ్ మినిట్స్) రాబోయే రోజుల్లో పసిడి ధరల దిశను స్పష్టం చేయనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అమర్‌నాథ్ యాత్రికులకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి.** దర్శనం చేసుకునే ఈ అవకాశం ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని దర్శనం కోసం భక్తులంతా ఒకే సంకల్పంతో ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో జమ్మూ కశ్మీర్‌లో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని ప్రధాని కొనియాడారు. యాత్ర విజయవంతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఏడాది యాత్రకు వెళ్లే భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా స్వచ్ఛత నియమాలను తూచా తప్పకుండా పాటించాలని, మారుతున్న వాతావరణ పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిపాలనా యంత్రాంగం, భద్రతా సిబ్బంది ఇచ్చే సూచనలను, ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా గౌరవించాలని సూచించారు. అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు భక్తులు తమ ప్రయాణ బడ్జెట్‌లో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక వస్తువుల కొనుగోలుకు కేటాయించాలని, ఇది అక్కడ ఉన్న పేద కుటుంబాలకు, యువతకు ఉపాధిని ఇస్తుందని పేర్కొన్నారు. రక్షాబంధన్‌తో ముగిసే ఈ యాత్ర జ్ఞాపకార్థం, 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని కోరారు. చివరగా, దేశమే ప్రథమమనే భావనతో మన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిస్తూ, బాబా అమర్‌నాథ్ ఆశీస్సులతో భక్తులందరి ప్రయాణం సుఖమయంగా, సురక్షితంగా సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

# ముమ్మరంగా సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణ

- ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ రాగి రాములు, బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)
ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం ఇంటింటికి ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ జరుగుతోంది. మెదక్ జిల్లాలో సుమారు 85 శాతం ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ పూర్తయిందని అధికార వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయిలో పాల్గొని, ఇంటింటికి తిరిగి సహకరించిన బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. నిన్న సాయంత్రం మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ బీఎల్ఏ-1లు, జిల్లా కన్వీనర్లతో సమావేశమై ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, మండల బృందం, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు బూత్ స్థాయి బృందాలు ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొనేలా చూడాలని సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం మొదటి వారంలో పూర్తికానుంది. అనంతరం మిగిలిన మూడు వారాల్లో ప్రతి బూత్‌లోని బీఎల్ఏ-1లు, బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు సమన్వయంతో పనిచేయాలి. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్ల ఇంటికి వెళ్లి, వారికి అవసరమైన సహాయం అందిస్తూ, వారి సమక్షంలోనే సక్రమంగా నింపించి బీఎల్ఓలకు అందజేయవలసిందిగా కోరుతున్నాము. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ బాధ్యత పూర్తిగా ప్రభుత్వ యంత్రాంగం, బీఎల్ఓలదే. అయితే పంపిణీ అయిన పత్రాలను ఓటర్లు సక్రమంగా నింపి అందజేసేలా వారికి సహకరించడం మన బాధ్యత. ఈ పత్రాల విషయంలో ఓటర్లలో కొంత గందరగోళం ఏర్పడుతున్నట్లు సమాచారం ఉంది. అందువల్ల, ఇప్పటికే అందించిన శిక్షణ సూచనలను అనుసరించి, ప్రతి ఫారాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఎటువంటి తప్పులు లేకుండా నింపించాలి. ప్రతి బూత్‌లో సుమారు 1,000 ఓట్లు ఉంటాయి. ఎంత కష్టమైనా కనీసం 50 శాతం అంటే 500 ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలను నింపించి బీఎల్ఓలకు అందించే లక్ష్యంతో పనిచేయాలని మన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తున్నందున జిల్లా పదాధికారులు, రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ మరో ఒకటి లేదా రెండు రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉన్నందున,వెంటనే ఇంటింటికి వెళ్లి పత్రాలను నింపించే పనిలో పూర్తిగా నిమగ్నం కావాలి. ప్రతి బూత్‌లో కనీసం 50 శాతం పత్రాలు సక్రమంగా నింపించి బీఎల్ఓలకు అందేలా కృషి చేయాలి. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఆదేశానుసారం, అలాగే మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ సూచనల మేరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. రాగి రాములు ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అన్నారు.




# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు..

- నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో దుకాణాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు.
- అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి.
- హవెలిఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ.







ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా నివారణలో భాగంగా హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్ధన గ్రామంలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో గ్రామంలోని హోటళ్లు,కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హవేళీఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం,నిల్వ,రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులను విక్రయించవద్దని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, జిల్లాలో ఇటువంటి ప్రత్యేక తనిఖీలు,అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ శ్రావణ్ పాల్గొన్నారు.

# సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి

- రాష్ట్ర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)
తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, శుక్రవారం రాష్ట్రంలోని పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల వివరాల ఆన్‌లైన్ నమోదు, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, ఈ-సాక్ష్య పోర్టల్ వినియోగం, ఇంటి వద్ద నుంచే కేసుల నమోదు, డయల్-100 కాల్స్‌పై పోలీసుల స్పందన, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలు, కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా తీసుకోవాల్సిన చర్యలు, కోర్టు అధికారులతో సమన్వయం, పోలీసు విధుల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో ప్రతి పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, పెండింగ్ కేసులు లేకుండా వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని, డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం జిల్లాలో ఇప్పటివరకు 14 కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధించబడిన కేసు గురించి డీజీపీ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ మరియు ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజా గౌడ్లను డీజీపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్య జరిగిన వెంటనే సాక్ష్యాధారాలను శాస్త్రీయంగా సేకరించడం, సాక్షుల వాంగ్మూలాలను పకడ్బందీగా నమోదు చేయడం, కోర్టు విచారణ సమయంలో సాక్షులను సమర్థవంతంగా సిద్ధం చేయడం వల్ల నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేయగలిగినట్లు వివరించారు. ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి, ప్రస్తుత దర్యాప్తు అధికారులను డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ అభినందించారు.

# ప్రమాదవశాత్తు పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్తో కాలిపోగా బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)



మెదక్ నియోజకవర్గం చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామానికి చెందిన చంద్రు పూరిగుడిసె ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంతో పూర్తిగా కాలిపోయింది.అందులో బియ్యం డబ్బులు బట్టలు అన్ని కాలిపోయాయి.ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారు తమ ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ సుధాకర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గవ్వలపల్లి యువజన సంఘం అధ్యక్షుడు కృష్ణ గౌడ్ ,మాజీ సర్పంచ్ గోపాల్, బాబు, అభిషేక్, శ్రీకాంత్, గోపాల్, చింటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో రావోజి తండాలో ప్రత్యేక డ్రై డే కార్యక్రమం

- నీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన




సింగరేణి మండల పరిధిలోని రావోజి తండా గ్రామపంచాయతీలో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక.డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించేందుకు గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, ఖాళీ స్థలాలు, నీటి ట్యాంకులు, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర ప్రాంతాలను పరిశీలించి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలను తొలగించాలని, దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి, ఏవైనా జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ వీవోఏలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు కూడా కార్యక్రమానికి సహకరిస్తూ పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు.

# అంతర్జాతీయ సహకార వారోత్సవాలు మెదక్ డిగ్రీ కళాశాల

- మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3(జన సంఘర్షణ)




అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా, మెదక్ పిఎసిఎస్ (పిఎసిఎస్) ఆధ్వర్యంలో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార రంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా వివిధ అంశాలపై చర్చలు, పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మెదక్ పిఎసిఎస్ చైర్మన్ చిలుముల హనుమంత రెడ్డి, మెదక్ జిల్లా సహకార అధికారి పద్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు సహకార వ్యవస్థ పనితీరుపై అవగాహన పెంచుకోవాలని, గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సాయిల్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.65లక్షల 89వేలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)



రాష్ట్రములోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ హుండీనీ శుక్రవారం రోజున ఏడుపాయలలోని గోకుల్ షెడ్‌లో లెక్కించినట్లు ఆలయ ఈఓ వీరేశం తెలిపారు.లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖమెదక్ జిల్లా ఇన్స్‌స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వెల్లడించారు. శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించామన్నారు.77 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.65 లక్షల 89 వేల 200 రూపాయలు, మిశ్రమ బంగారం 000.038.000 గ్రాములు, మిశ్రమ వెండి 001.230.000 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయిబాబా, నరేశ్, మహేష్, యాదగిరి, దీపక్ రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక
శనివారం
04 జులై 2026

# భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ.ఎస్ లోకేష్ కుమార్ స్పష్టం చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ సంబంధిత ఆర్డీవోలు, తాహాసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో జిల్లాలో భూ సర్వే అమలు తీరు, భూభారతి, సాదా బైనామా, రెవిన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత అంశాలపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో 24 గ్రామాలు రీ సర్వే ఎంపికకగా 7 గ్రామాల్లో పూర్తి రీ సర్వే పూర్తి అయిందని, 18 గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా సమర్థవంతంగా భూ సర్వే నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. భూముల రీ సర్వే ప్రక్రియలో తాసిల్దార్లు ఆర్డీవోలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అంశాలను భూ పరిపాలన నిబ నిబంధనలకు లోబడి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ భూ సర్వేలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ఈ రీ సర్వే జరగాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించి ఎక్విప్మెంట్స్ సరిపడా అందుబాటులో



ఉంచుతామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (ఎల్పీఎం) భూముల సరిహద్దులు స్పష్టంగా ఉండేందుకు వీలుగా కొత్తగా ల్యాండ్ పార్శిల్ మ్యాప్ నంబర్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ గతంలో రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ,సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో పటిష్ట ప్రణాళికతో ఈ సర్వే ప్రక్రియ పూర్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సేవలు,మ్యుటేషన్ ప్రక్రియలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాలు సర్వే ప్రక్రియ పూర్తి అయినవని తెలిపారు. భూ సర్వే నిర్వహించేటప్పుడు గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు డెడ్ లైన్ తప్పనిసరిగాపాటించాలన్నారు. గ్రామసభల తేదీలు వాయిదా వేయకూడదని స్పష్టం చేశారు భూ సర్వేలో బౌండరీ ఫిక్సింగ్, ప్రభుత్వ భూములు గ్రామకంఠం సంబంధిత విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గతంలో 1946 సంవత్సరంలో సర్వే నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఎలాంటి సర్వే జరగలేదని భూముల రి సర్వే ప్రక్రియ చేపట్టి



నిజమైన భూలబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్స్ కు గౌరవ వేతనం అందించే విషయంలో సుముఖత వ్యక్తం చేస్తూ వారం వారం చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ల్యాండ్ సర్వేయర్ ఏ, డి కిషన్ ను ఆదేశించారు. అనంతరం సాదాబైనామ, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని పరిష్కరించాలన్నారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాలని గతంలో నిర్వహించే సర్వే సాధారణ ఎక్విప్మెంట్తో జరిగిందని ఇది పూర్తిగా డిజిటల్ సర్వేనని సమర్థతతో పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. రీ-సర్వే కార్యక్రమం నిర్దేశిత గడువులోగా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, కమిషనర్ గారి ఆదేశాల మేరకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద గ్రామీణ మహిళకు ఆర్థిక సహాయం

- వాహన ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు
- ఆపద మహిళను ఆదుకున్న మీకోసం మేమున్నాం టీమ్


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండే, జులై 03(జనసంఘర్షణ)

చర్ల మండలం, ఉప్పరిగూడెం గ్రామ వాస్తవ్యులు సోయం రమ 44, భర్త సోయం వెంకటేశ్వరరావుకు ఇటీవల దుమ్ముగూడెం, సీతానగరం గ్రామం వద్ద జరిగిన ఓ మోటారు సైకిల్ యాక్సిడెంట్లో తలకు తీవ్ర గాయమై ప్రాణాంతకం కావడంతో, ఖమ్మం, ప్రసూన న్యూరో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పేదరికంతో ఉన్న వీరి కుటుంబ సభ్యులు, ప్రస్తుతం ఆమె చికిత్సకు అయ్యే ఖర్చు భరించలేని పరిస్థితుల్లో మీకోసం మేమున్నాం టీం, ను ఆశ్రయించడంతో, ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి 13,000 రూపాయలను సేకరించడం జరిగింది. డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం కడు సోచనీయం. రూపాయలు పదమూడు వేలు 13,000 సొమ్మును, చర్లలోని మేమున్నాం కార్యాలయంలో సంస్థ సభ్యులు చింతలపాటి అశోక్ గౌడ్ చేతుల మీదుగా, వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. యాక్సిడెంట్ జరగంగానే తక్షణ కర్తవ్యంగా అందరి కి తెలీయా పర్చిన ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి కు కృతజ్ఞతలు తెలుపుతూ, చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ పలు విషయాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనుకోని విపత్తు సమయంలో వచ్చే కష్టాలకు, దిగువ మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల కుటుంబాలు అత్యంత బాధాకర పరిస్థితుల్లో ఉంటారని, అటువంటి సమయాల్లో మనం అందించే చిన్న మొత్తం కూడా ఎంతో భరోసాను ఇస్తుందని, ప్రతీ ఒక్కరూ కూడా ఈ



విషయాన్ని గమనించి ఒకరికొకరు సహాయ మందించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, జవ్వాది సతీష్, గొట్టిపాటి శ్రీనివాసరావు, బూహ్యావరపు ప్రతాప్, కవ్వాల రాము, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, సొల్లంగి నాగేశ్వరరావు, ఇర్ప పెద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా పాపన్నపేట మండలానికి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు కుటుంబాల్లో జరిగిన వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలో అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు రాజప్ప కుమారుడు వివాహం కొత్తపల్లిలో అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. అలాగే మిన్పూర్ గ్రామ అధ్యక్షుడు గంగా రాములు సోదరుడు వివాహం ఎస్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వివాహం వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట్ మండల్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, తాజా సర్పంచ్ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు లింగారెడ్డి, శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు వడ్ల కుబేరుడు, నర్సింలు, నాయకులు ఏసు, గంజి నవీన్, చంద్రమోహన్ గౌడ్, ప్రభు గౌడ్, తలారిల సంతోష్, కిరణ్ గౌడ్ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఆహార భద్రతా అధికారులు

హైదరాబాద్/జులై3/(జన సంఘర్షణ)







పోలీసులు ఒక దుకాణంపై దాడి చేసి మాంసంలో కల్తీకి సంబంధించిన అక్రమ రవాణాను వెలికితీశారు. ఆపరేషన్ సందర్భంగా గొర్రె మాంసంతో కలిపిన ఆవు మాంసంగా అనుమానిస్తున్న సుమారు 50 కిలోల మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక హోటళ్లకు తక్కువ ధరలకు కల్తీ మాంసాన్ని సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై ఉస్మాన్ ఖురేషి, జహంగీర్అనే ఇద్దరు వ్యక్తులను అధికారులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న మాంసం నమూనాలను వాటి కూర్పును నిర్ధారించడానికి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపారు. ఈ మాంసాన్ని కొనుగోలు చేసినట్లు అనుమానిస్తున్న హోటళ్ల పేర్కొన్నారు.

# జాతీయ రహదారి 44 బైపాస్ వంతెన గోడకు ఢీకొని మహిళ మృతి

- కేసు నమోదు చేసిన పోలీసులు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)

03.07.2026 న 09:30 గంటలకు, ఫిర్యాదుదారు నుండి పిటిషన్‌ను స్వీకరించారు. అనుముల నిర్మల భర్త ప్రసాద్, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: ఎస్సీ(మాల), వృత్తి గృహిణి, గ్రామం: అక్కన్నపేట గ్రామం, రామాయంపేట మండల్ నేరం జరిగిన ప్రదేశంలో ఫిర్యాదును సమర్పించారు.రామాయంపేట పట్టణం శివార్లలోని మెదక్ రోడ్‌లో ఎన్ హెచ్-44 బైపాస్ వంతెన. అందులో ఆమె భర్త, అనుముల ప్రసాద్ తండ్రి రత్నయ్య, వయస్సు: 35 సంవత్సరాలు, 02-07-2026న రాత్రి 7:30 గంటలకు, అక్కన్నపేట నుండి రామాయంపేటకు అతనిపై వెళుతున్నట్లు పేర్కొంది. గ్లామర్ మోటార్‌సైకిల్ నం. TS 09 CC T/R 3458. మోటార్‌సైకిల్‌ను తొందరపాటుతో మరియు నిర్లక్ష్యంగా నడుపుతున్నప్పుడు, అతను నియంత్రణ కోల్పోయి, రామాయంపేట శివార్లలోని మెదక్ రోడ్‌లోని ఎన్.హెచ్-44 బైపాస్ వంతెన గోడకు వ్యతిరేకంగా దూసుకెళ్లాడు. పట్టణం ఫలితంగా తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదం గురించి తన బంధువు ప్రభాకర్ తనకు ఫోన్‌లో సమాచారం ఇచినాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రైవేట్ ల్యాబ్‌లపై డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 3 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని పలు ప్రైవేట్ డయాగ్నిక్ సెంటర్‌లు, ల్యాబ్ లను మెదక్ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ గణేశ్వర్, రామాయంపేట సిహెచ్ సి డాక్టర్ లింబాద్రి, శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సులు, నాణ్యత ప్రమాణాలు, ల్యాబ్ నివేదికల జారీ విధానాన్ని పరిశీలించారు. నిబంధనలకు తప్పనిసరిగా పాటించాలని, రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.

# బీబీపేట్ మండలనికి నూతన మండల అభివృద్ధి అధికారిగా అర్. నరేష్

కామారెడ్డి బీబీపేట్ జూలై 03 ( జన సంఘర్షణ )



బీబీపేట్ మండల నూతన ఎంపీడీవోగా ఆర్. నరేష్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ.. తాను 2022 సంవత్సరం నుండి ఈరోజు వరకు బీబీపేట్ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తనకు అండగా నిలిచి, విధుల నిర్వహణలో సహకరించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అనధికార సిబ్బంది, ప్రెస్ మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇష్టం లేని పెళ్లి చేశారని మహిళ ఆత్మహత్య

భిక్కనూర్ , జూలై 03 ( జన సంఘర్షణ )



కామారెడ్డి జిల్లా, బిక్కనూర్ మండల కేంద్ర శివారులో కేజేఎల్ పౌల్ట్రీ ఫామ్లో పనిచేస్తున్న. పశ్చిమ బెంగాల్కు చెందిన శీవి గిరి(20) అనే వివాహిత గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కాగా మృతురాలు తనకు ఇష్టం లేని రాజ్ కుమార్తో పెళ్లి చేశారని, మానసిక ఆందోళనతో ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎమ్మార్వో సునీతా దేవి, ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# మల్కాపూర్ - రామాయంపేటకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం

కామారెడ్డి ,బీబీపేట్ జూలై 03/ ( జన సంఘర్షణ )



బీబీపేట మండలం మల్కాపూర్ గ్రామం నుంచి రామయంపేట్‌కు ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. సిరిసిల్ల డిపో నుంచి నడిచే ఈ బస్సు ఇకపై మల్కాపూర్ మీదుగా రామయంపేట్‌కు వెళ్లనుంది. బస్సు సేవలను గ్రామ సర్పంచ్ నాగరాజు ప్రారంభించారు. ఈ బస్సు సేవలతో మల్కాపూర్ గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన విద్యుత్ మీటర్ అందజేత

పోతంగల్../. జులై3/(జన సంఘర్షణ)



పోతంగల్ మండలంలోని, తిర్మలాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా ఉచిత కరెంటు మీటరు అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల విద్యుత్ శాఖ అధికారి యార్లగడ్డ రాజేష్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీదేవి, లైన్మెన్, ఖదీర్, గ్రామస్తులు జయరాం, విజయ్, లాలయ్య, నాగనాథ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షల లోన్కు రూ.6 లక్షల లంచం

ఆంధ్రప్రదేశ్/జులై 3/(జన సంఘర్షణ)



అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) లంచగొండి తిమింగలాన్ని పట్టుకుంది. తిరుపతి జిల్లా మత్స్యశాఖ అధికారి నెల్లూరు రెడ్డయ్య రూ.3 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. చేపల పెంపకం కోసం మంజూరైన రుణంలో తనకు డబ్బు ఇవ్వాలని లబ్ధిదారుడిని రెడ్డయ్య డిమాండ్ చేశాడు. రూ.50 లక్షల లోన్ నుంచి రూ.6 లక్షలు కావాలని పట్టుబట్టాడు. అందులో రూ.3లక్షలు తీసుకుంటూ ఏసీబీకి దొరికాడు. కడపలో రెడ్డయ్య నివాసంలో అధికారులు సోదాలు చేపట్టారు.

## నమ్మించి రూ.70 లక్షలు దోచేశారు..!

నిజామాబాద్/జులై 3/(జన సంరక్షణ)



నిజామాబాద్ లోని ఓ స్కానింగ్ సెంటర్లో నమ్మకంగా ఉంటూ యజమానికే రూ. 70 లక్షలకు పైగా టోకరా వేసిన ఉదంతం వెలుగుచూసింది. గత ఆరేళ్లుగా నకిలీ రసీదులతో సూపర్ వైజర్ సత్యనారాయణ, ఉద్యోగి మీనా మోసానికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్ట్ చేసినట్లు వన్టేన్ ఎస్హెచ్ఓ రఘుపతి శుక్రవారం తెలిపారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 6 మొబైల్ ఫోన్లు

బోధన్/జులై 3/(జన సంఘర్షణ)



రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 6 మొబైల్ ఫోన్లను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి, శుక్రవారం బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. ఫోన్ ఐఎంఈఐ నంబరు భద్రపరుచుకోవాలని, అపరిచితులకు ఓటీపీలు, బ్యాంక్ వివరాలు చెప్పి మోసపోవద్దని ఆయన సూచించారు.

## రిపుల్స్ పాఠశాలలో ఉత్కంఠభరితంగా విద్యార్థి కేబినెట్ ఎన్నికలు

బిచ్కుంద/జులై 3/(జన సంఘర్షణ)



బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని రిపుల్స్ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థి కేబినెట్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పాటు ఇతర పదవులకు విద్యార్థులు పోటీ పడగా, విద్యార్థులు, ఉపాధ్యా యులు ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ శ్యామల తొలి ఓటు వేసి ఓటు ప్రాముఖ్యతను వివరించారు.

## పోలీస్ ఇమేజ్ను పెంచేవిధంగా సిబ్బంది వ్యవహరించాలి: సీపీ

నిజామాబాద్/జులై 3/( జన సంఘర్షణ)



నిజామాబాద్ క్రైం: పోలీస్ ఇమేజ్ను పెంచేవిధంగా సిబ్బంది వ్యవహరించాలని సీపీ సాయిచైతన్య సూచించారు. మెండోరా పోలీస్ స్టేషన్ ను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టరు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో, సోషల్ మీడియా ద్వారా అవ గాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్న పోలీసులు నిక్కచ్చిగా వ్యవహరించి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ సరిహ ద్దులో నిర్మల్, మెట్ పల్లి ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ రూల్సును పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, మెండోరా ఎస్సై సుహాసిని, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 03, (జన సంఘర్షణ):

తెలుగు విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి క్యాంపస్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు, తెలుగు సంస్కృతి పరిరక్షకులు ,విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. విద్యార్థులు క్యాంపస్లో శాంతియుతంగా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా దాదాపు 30 మందికి పైగా పోలీసులు లాఠీలతో క్యాంపస్లోకి ప్రవేశించి మోహరించారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. "మేము విద్యార్థులమా? లేక రౌడీలు, కబ్జాదారులు, సంఘవ్యతిరేక శక్తులమా?" అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ వ్యక్తికి మద్దతుగా వ్యవహరించడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. దాదాపు 2,500 మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రైవేట్ వ్యక్తుల ప్రభావం నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తెలుగు, సంస్కృతిక ద్రోహి తిరుమల రావు వ్యక్తిగత సామగ్రిని వెంటనే క్యాంపస్ నుంచి తొలగించాలని, ఆద్యకళ ఆక్రమణలో ఉన్న గదులను తక్షణమే తెలుగు విశ్వవిద్యాలయానికి అప్పగించాలని కోరారు. తెలుగు భాష, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి క్యాంపస్లోనే కొనసాగాలని, దానిని పరిరక్షించి అభివృద్ధి చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు, పరిరక్షణ సమితి సభ్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాచుపల్లి, వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోని విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు కూడా ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. నాంపల్లి క్యాంపస్ను



పరిరక్షించాలని, తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లిలోనే కొనసాగాలని వారు డిమాండ్ చేశారు. అలాగే తిరుమలరావు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విశ్వవిద్యాలయ పరిరక్షణ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు."తెలుగు విశ్వవిద్యాలయాన్ని కాపాడుకుందాం – నాంపల్లిలోనే కొనసాగిద్దాం, పరిరక్షిద్దాం, అభివృద్ధి చేద్దాం" అనే నినాదాలతో మొదటి రోజు రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగాయి.

## అంతర్జాతీయ పరిజ్ఞానం అనర్గల వాక్చాతుర్యం..

- రాష్ట్రస్థాయి ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో 9 మంది మెదక్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ
- అదనపు కలెక్టర్ నగేష్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 3 (జన సంఘర్షణ)

రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు మొదటి సారిగా నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ పటిమను వెలికి తీసేందుకు, అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని కలిగించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులలో భావవ్యక్తీకరణ నైపుణ్యం వెల్లి విరవాలంటే ఇలాంటి కార్యక్రమాలతో పాటు మాదిరి పార్లమెంట్ వంటి కార్యక్రమాలను మండల, జిల్లా స్థాయిలో కూడా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాజు సోషల్ ఫోరం సభ్యులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా వారు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచేందుకు వారిని ప్రోత్సహిస్తూ ముందుండి నడిపించినటువంటి గైడ్ టీచర్లను శాలువాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ మే నెలలో నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు పది మంది వివిధ దేశాల ప్రతినిధులుగా ఒకరు అంతర్జాతీయ ప్రెస్ మండలి సభ్యులుగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ మొత్తం మంది విద్యార్థులను ఐదు కమిటీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లాకు ఐక్యరాజ్యసమితి బాలల నిధి అనే కమిటీలో దోపిడీ, అక్రమ రవాణా, కార్మిక దోపిడీలను



నివారించడానికి, ప్రతిస్పందించడానికి బాలల రక్షణ చట్టాన్ని మెరుగుపరచడం అనే అంశాన్ని కేటాయించడం జరిగింది. ఈ అంశంలో నాలుగు విభాగాలలో 10 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కేటాయించడం జరిగింది. అందులో 8 మంది విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందిన వారే విశేషం. ఈ అంశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ అల్లాదుర్గుకు చెందిన పల్లె పూజ శ్రీ టర్కీ దేశ ప్రతినిధిగా వ్యవహరించి ఉత్తమ డెలికేట్ అవార్డును పొందడం జరిగింది. అదేవిధంగా రెండు హై కమండెషన్ అవార్డులలో రెండూ మెదక్ జిల్లా విద్యార్థులకే దక్కటం అభినందనీయం అందులో శంకరంపేట ఆర్ మోడల్ స్కూల్ కు చెందిన బి అభిజ్ఞ ఎమన్ దేశానికి ప్రతినిధిగా, నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ఎల్ వనిశిక థాయిలాండ్ దేశానికి ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. స్పెషల్ మెన్షన్ అవార్డుల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి హవేలీ ఘన్పూర్ మండలానికి చెందిన కే అభినయ వియత్నాం ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డును గెలుచుకున్నారు. అదేవిధంగా హానరబుల్ మెన్షన్లో భాగంగా ఐదు అవార్డులలో నాలుగు మెదక్ జిల్లాకే దక్కాయి నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్కు చెందిన ఆర్సియా ఫాతిమా ఉగాండాకు ప్రతినిధిగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళకల్ మనోహరాబాద్ మండలానికి చెందిన పావులే ఐశ్వర్య యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కు ప్రతినిధిగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు ప్రతినిధిగా సమీక్ష, టి జి ఆర్ ఎస్ గర్ల్స్ మెదక్, వార్డు నెంబర్ వన్ గాంధీనగర్కు చెందిన తోవల్లి జయశ్రీ యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. అదేవిధంగా అంతర్జాతీయ ప్రెస్ లో స్పెషల్ మెన్షన్ అవార్డులో భాగంగా శంకరంపేట ఆర్ మాడల్ స్కూలుకు చెందిన చైతన్య తేజ కు ఈ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనం మూర్తి, సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం అధ్యక్షులు తిరునగరి నర్సింలు, సోషల్ ఫోరం రాష్ట్ర బాధ్యులు ఉన్నం రవిబాబు, సోషల్ ఫోరం జిల్లా కోశాధికారి సత్యనారాయణ, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

## తాళం తెరవరు..! సమయానికి రారు..?

- సమయం 11.కావొస్తున్నా కోటగిరి ఎంపీడీవో కార్యాలయానికి తాళం తెరువని వైనం
- సమయపాలన పాటించని అధికారులు..! సమస్యల వలయంలో ప్రజలు..?

కోటగిరి/ జులై 03/(జన సంఘర్షణ)

కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే అధికారుల తీరు ప్రజలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుంది. నిత్యం అధికారులు, సిబ్బంది అలసత్వంతో ప్రజా సమస్యల పరిష్కారం కుంటుపడుతుంది. మండల అభివృద్ధికి ప్రణాళికలు రచించాల్సిన అధికారులే అలసత్వంతో ఆలస్యంగా విధులకు రావటం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారుతుంది. ఇటీవల అధికారుల బదిలీలు జరిగిన అనంతరం దాదాపు చాలామంది సిబ్బంది, అధికారులు కొత్తవారు బదిలీపై రావడంతో కోటగిరి మండల పరిషత్ కార్యాలయం లో ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా మారింది. ఇటు నాయకులతో గానీ అటు ప్రజలతో గాని అధికారులు ఇంకా మమేకం అవ్వకపోవడంతో అధికారులు సమయపాలన పాటించకపోవటం, ఎవరు ఏ సమయానికి వస్తున్నారో తెలియక పనుల కోసం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమస్యలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలు కావస్తున్నప్పటికీ అధికారులు, సిబ్బంది జాడ లేకపోవడం గమనార్హం. ఉదయం 11 గంటల సమయం అవుతున్న కార్యాలయానికి తాళం తీయలేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు సకాలంలో విధులకు రాకపోవడం పక్కన పెడితే ముందుగా వచ్చి పనులు చేయాల్సిన కింది స్థాయి ఉద్యోగులు సైతం సమయానికి రాకపోవడంపై ప్రజలు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై



కోటగిరి మండల పరిషత్ కార్యాలయ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ఉపాధి హామీ విభాగం, మండల పరిషత్ విభాగం లో దాదాపు 10 నుండి 15 మంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నా ఒక్కరు కూడా సమయానికి రాకపోవడం ఆశ్చర్యానికి గురించేస్తుంది. ప్రజా పాలన కార్యక్రమాలన్నీ ఎంపీడీవో కార్యాలయం నుండే ప్రభుత్వం నిర్వహిస్తున్నందున ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలు ఎంపీడీవో కార్యాలయానికి పరుగులు పెడుతున్నారు. అలాంటిది ప్రజా పాలన విధులను గాలికి వదిలేసి ఉదయం 11 కావొస్తున్నా అధికారుల జాడ లేకపోవడంతో పనుల కోసం వచ్చిన ప్రజలు వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా కోటగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారుల తీరు ప్రజలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుంది. గతంలో కోటగిరి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహించడం వల్ల కార్యాలయం ఉదయం తొమ్మిదింటికే తెరుచుకునేదని ప్రస్తుతం ఆయన వేరే చోటికి ట్రాన్స్ఫర్ కావడం వల్ల నిత్యం ఇదే తంతు కొనసాగుతుందని ప్రజలు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న అటెండర్ నిజామాబాద్ నుండి నిత్యం రాకపోకలు కొనసాగిస్తుండడంతో ఆఫీసు ఆలస్యంగా తెరుచుకుంటున్నట్లు తెలుస్తుంది. ఉదయం 11 కావొస్తున్నా ఆఫీసుకి తాళం తీయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై కోటగిరి ఎంపీడీవోను వివరణ కోరగా అటెండర్ బయటకు వెళ్లడం వల్ల ఆలస్యమైందని చెప్పడం గమనార్హం. ఆ తర్వాత ఉద్యోగులు, అధికారులు వచ్చారని చెప్తున్నప్పటికీ ఒకరిద్దరు కూడా అధికారులు రాకపోవడం గమనించదగ్గ విషయం.

# ప్రాణం తీసిన కల్లు-మద్యం మిక్సింగ్










- కల్లులో లిక్కర్ కలుపుకొని తాగిన ఇద్దరు వ్యక్తులు
- ఒకరు మృతి... మరొకరు సీరియస్

నిజామాబాద్/జులై 3/(జన సంఘర్షణ)

కిక్కు కోసం కల్లులో మద్యం కలిపి సేవించిన వ్యక్తి మృతి చెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన ఎడపల్లి మండలం అంబంలో జరిగింది. బోధన్ మెయిన్ రోడ్డు నర్సాపూర్ అక్రమ కల్లు దుకాణంలో అంబం గ్రామానికి చెందిన విట్టల్, లక్షయ్యలు కిక్కు కోసం కల్లులో మద్యం కలిపి సేవించారు. ఇద్దరిలో విఠల్ మృతి చెందగా, లక్ష్మయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. మద్యం కలిపిన కల్లు సేవించడమే ఘటనకు కారణమా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## విద్యార్థుల అవస్థలు సర్కారుకు పట్టవా..?

నిజామాబాద్/జులై 3/(జన సంఘర్షణ)



నిజామాబాద్ నగరంలోని దుబ్బ హైస్కూల్లో అసౌకర్యాలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఐద్వా నాయకురాళ్లు అనిత, శ్రీదేవి ప్రశ్నించారు. వారు పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుబ్బా ప్రభుత్వ పాఠశాలలో వర్షం పడితే గ్రౌండ్లో కనీసం నిలబడే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్లో 450 మంది పిల్లలు ఉన్నారని.. అయితే బాత్రూంలు మాత్రం రెండే ఉన్నాయన్నారు. ఆడపిల్లలు వాష్ రూంకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలురు తప్పనిపరిస్థితుల్లో స్కూల్ బయటకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో చుట్టుపక్కల వాళ్లు విద్యార్థులను దూషిస్తున్నారని ఆమె వాపో యారు. అలాగే తరగతి గదుల్లో టైల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయని.. ఇవి తగిలి విద్యార్థులు గాయాలపాలవుతున్నారని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాలు చిరిగిపోయాయని.. అలాగే తరగతి గదుల్లో బెంచీలు కూడా సరిగ్గా లేవన్నారు. విద్యార్థులకు నాసిరకమైన దుస్తులు పంపిణీ చేయడంతో వారు వేసుకున్న కొన్నిరోజులకే చిరిగిపోయా యని తెలిపారు. విద్యార్థులకు నీటి సౌకర్యం కూడా లేదని..దీంతో భోజన సమయంలో అవస్థలు పడుతున్నారన్నారు. బాలికలు వాష్ రూంలు సరిగ్గా లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## బీర్కూరులో పశువులకు ఎల్ఎస్డీ నివారణ టీకాలు

- రైతులు తప్పనిసరిగా వేయించాలి: పశువైద్యాధికారి

బీర్కూర్/జులై 3/(జన సంఘర్షణ)



బీర్కూరు మండల కేంద్రంలో పశువులను ముద్ద చర్మవ్యాధి (ఎల్ఎస్డీ) నుంచి రక్షించేందుకు శుక్రవారం ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పశువైద్యాధికారి విజయ్, గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో చేపట్టగా, పశువులకు ఎల్ఎస్డీ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి విజయ్ మాట్లాడుతూ.. ఎల్ఎస్డీ వ్యాధి సోకిన పశువుల చర్మంపై దద్దుర్లు, కు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ, వెటర్నరీ డాక్టర్ విజయ్, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ కుతడి శంకర్

బాన్సువాడ /జులై 3/(జన సంఘర్షణ)



బాన్సువాడ నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కుతడి శంకర్ శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, అలాగే బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, రైతు సంక్షేమం, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై వారు పరస్పరం చర్చించినట్లు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## 122 మంది 2బీహెచ్కే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

బాన్సువాడ /జులై 3/(జన సంఘర్షణ)



ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేతులు మీదగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామానికి చెందిన 122 మంది 2బీహెచ్కే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే జన్మదినం

- జులై 4న చిల్లర్గిలో ఉచిత ఆరోగ్య, రక్తదాన శిబిరం జుక్కల్ ఎమ్మెల్యే..

జుక్కల్/జులై 3/(జన సంఘర్షణ)




శ్రీ తోట లక్ష్మీకాంతరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 2026 జులై 4వ తేదీన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరం పిట్లం మండలం, చిల్లర్గి గ్రామంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ ఉచిత సేవా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనవలసిందిగా నిర్వాహకులు మనవి చేశారు. కాగా, జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంత్ రావు జయంతి సందర్భంగా భారీ ఉచిత ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారని కూడా పేర్కొనబడింది.

## బోధన్‌లో వరుణ మహాయాగం నిర్వహణ

బోధన్/జులై 3/(జన సంఘర్షణ)




రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని సంకల్పిస్తూ బోధన్ పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం వరుణ మహాయాగం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాయాగంలో బాసర వేదభారతి విద్యాపీఠం వేదపండితులు, వేద విద్యానందగిరి స్వామీజీ ఆశీర్వచనాలతో వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక హోమాలు, యజ్ఞయాగాదులు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని, ప్రకృతిలో సమతుల్యత నెలకొనాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మికవేత్తలు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామీజీ ఆశీర్వచనంతో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. మహాయాగం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బారడి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహణ

పోతంగల్/జులై 3/(జన సంఘర్షణ)





పోతంగల్ మండల కేంద్రంలో బారడి పోచమ్మ బోనాలు శుక్రవారం గ్రామ ప్రజలందరూ ఘనంగా బోనాలతో అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా గ్రామస్తులందరూ అమ్మవారికి చీర, సారీ తో పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్క గడప నుండి బోనాలను తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి ఈ ఏటా సమృద్ధిగా వర్షాలు పడాలని, పంటలు బాగా పండాలని, పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలని అమ్మకు మొక్కుకున్నారు. అదేవిధంగా మారేడు పోచమ్మ గుడి ప్రాణంగంలో మూతబడిన పాత బావిని గత వారం రోజుల నుండి పోతంగల్ గ్రామపంచాయతీలోని పంచాయితీ సిబ్బంది శుభ్రం చేయడంతో భక్తులందరూ సంతోషపడ్డారు కావున గ్రామంలోని గోల్డెన్ జిమ్ వ్యవస్థాపకులు పబ్బ శేఖర్ పంచాయితీ కార్మికులకు బోనాల పండుగ సందర్భంగా వారికి బట్టలను పంపిణీ చేయడం జరిగింది. పంచాయతీ కార్మికులకు నేమిప్పుడు రుణపడి ఉంటామని శేఖర్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలోగ్రామస్తులు, సర్పంచ్ సంధ్య బజరంగ్ మన్మోహన్, దేశాయిబాబా గంధపు పవన్, గంధపు సాయి కిరణ్, గంగాధర్ పటేల్, మాజీ సర్పంచ్ గంట్ల విట్టల్, ఎంపీటీసీ మాజీ కేశ వీరేశం, మాణికప్ప, సాయ గౌడ్, వడ్ల దత్తు, ఎమ్మార్పీఎస్ పోచిరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు...!!




అమరావతి/జులై 3/(జన సంఘర్షణ)

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర:ది హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత ప్రధాన న్యాయమూర్తి సంప్రదింపులతో ఈ నియామకాలు చేపట్టారు. నియమితులైన న్యాయమూర్తులు సునీత గంధం: ఈమె ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



నిజామాబాద్/జులై 3/ (జన సంఘర్షణ)

నిజామాబాద్ : నగరంలో గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట పడడంతో లేదు. తాజాగా ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. నగరంలోని పూలాంగ్, బోధన్ బస్టాండ్ ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఎండు గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 200 గ్రాముల ఎండు గంజాయి, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్ చేసిన ట్లు తెలిపారు. తనిఖీల్లో సీఐ వెంకటేష్, రాముకుమార్, సిబ్బంది భూమన్న, విఠల్, లక్ష్మీనర్సయ్య, శివకుమార్, సాయికుమార్, శ్యాంసుందర్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్‌పై వేటు

సూర్యాపేట జిల్లా కోదాడ/జులై 3/(జన సంఘర్షణ)



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాన్వాయ్‌ను షెడ్యూల్ రూట్లో కాకుండా మరో మార్గంలో తీసుకెళ్లిన ఎస్ఐ. ఎస్ఐ గోపాల్ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. డీజీపీకి స్వయంగా ఫిర్యాదు చేసిన డిప్యూటీ సీఎం భట్టి జోనల్-2 ఐజీ, సూర్యాపేట ఎస్పీలను వివరణ కోరిన భట్టి. ఎస్ఐ గోపాల్‌ను వీఆర్‌కు అటాచ్ చేస్తూ పోలీసు శాఖ ఉత్తర్వులు.

# రామంతాపూర్కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**-డీజీపీ సి.వి.ఆనంద్ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గంలోని రా మంతాపూర్ డివిజన్కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ను మంజూరు చేయా లని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రామంతాపూర్ డివిజన్లో సుమారు లక్ష మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతం ఉప్పల్ పోలీస్ స్టేషన్, ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండటంతో ప్రజలకు పోలీసు సేవలు సకాలంలో అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరిం చారు. అలాగే హబ్సిగూడ ప్రాంతాన్ని కూడా రామంతాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభా, విస్తారమైన భౌగోళిక పరిధి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సంఘవ్యతిరేక శక్తుల కదలికలను సమర్థంగా అరికట్టాలంటే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు అత్యవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ మరింత పటిష్టమవడంతో పాటు నిఘా వ్యవస్థ బలోపేతం అవుతుందని,ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రామంతాపూర్ ప్రజల భద్రత, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి ప్రత్యేక పోలీస్ స్టేషన్ను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డీజీపీ సి.వి. ఆనంద్ను కోరారు.

## అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించాలి

**-రాజ్యసభ సభ్యుడు వేం.నరేందర్ రెడ్డిని కోరిన కాంగ్రెస్ నేతలు**



**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గంలోని రామం తాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి, సుంద రీకరణ పనులకు అదనపు నిధులు కేటా యించాలని మేడ్చల్ జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మల్కాజిగిరి అసెంబ్లీ నియో జకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమం తరావు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉప్పల్ నియోజ కవర్గంలోని పలు చెరువుల అభివృద్ధి, సుందరీకరణ కోసం ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా నిధులు మంజూరై పనులు ప్రారంభమైనప్పటికీ, రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులకు కేటాయించిన నిధులు పూర్తి స్థాయి అభివృద్ధి పనులకు ఏమాత్రం సరి పోవని వివరించారు. ఈ రెండు చెరువులను ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు వాకింగ్ ట్రాక్లు, లైటింగ్, హరితవనం, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతిపై రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి అవ సరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## కొండాపురంలో హక్ రైతు సేవా కేంద్రం ప్రారంభం

**-ప్రారంభించిన మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ**






**గద్వాల్ :**
గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో హక్ రైతు సేవా కేంద్రాన్ని మహబూబ్నగర్ పార్ల మెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపీకి గ్రామ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ, రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు ఒకేచోట అందుబా టులో ఉండేలా రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ సలహాలు తదితర సేవలను రైతులు ఈ కేంద్రాల ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు. రైతులు హక్ రైతు సేవా కేంద్రా ల సేవలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాము లు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, మండల అధ్యక్షుడు శ్రీపాద్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి, ఉప సర్పంచ్ భీమ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రజక నరసింహ, దేవేందర్ రెడ్డి, రఘుగౌడ్, తిమ్మప్ప, సూర్యకాంత్ రెడ్డి, మంగ్లీ వీరేష్, హనుమంతు, రంగారెడ్డి, కొండా పురం గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టూ వీలర్ మెకానిక్ దినోత్సవం

**-మల్దకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్ఐ శ్రీహరి**

**గద్వాల్**
ప్రపంచ టూ వీలర్ మెకానిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శుక్రవారం మెకానిక్కు ఘనంగా వేడుకలు నిర్వహించారు. సీనియర్ మెకానిక్, తాటికుంట మాజీ సర్పంచ్ అంజి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మల్దకల్ ఎస్ఐ శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీహరి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో టూ వీలర్ మెకానిక్ల పాత్ర కూడా కీలకమని అన్నారు. తమ వద్దకు వచ్చే ప్రతి వాహనదారుడికి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమైన భద్రతా సాధనమని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించాలని పిలుపునిచ్చారు. అలాగే అనుమానాస్పదంగా దొంగ బైక్లను విక్రయించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు. మెకానిక్లు అప్రమత్తంగా వ్యవహరిస్తే వాహన చోరీలను అరికట్టడం సులభమవుతుందని పేర్కొన్నారు. ఈ

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం

**-పెద్దపల్లిలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల్ :**
పేద ప్రజల ఎన్నో ఏళ్ల సొంతింటి కలను ప్రజాపాలన ప్రభుత్వం సాకారం చేస్తోందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారురాలు సంధ్య (భర్త రాఘవేంద్ర) నిర్మించుకున్న నూతన గృహాన్ని ఎమ్మెల్యే శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గృహప్రవేశ కార్యక్ర మంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలు



లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో విడతల వారీగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని జమ చేస్తోందని, ఆ నిధులతో పాటు లబ్ధిదారులు తమ వంతు సహకారంతో ఇళ్లను అన్ని సౌకర్యాలతో నిర్మించుకుంటున్నారని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం 2,000కు పైగా ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని



ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రభుత్వం అందించే నిధులపై ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన ప్రతి అర్హ లబ్ధిదారుకు నిధులు అందుతాయని స్పష్టం చేశారు. ఇంకా ఇళ్లు మంజూరు కాని అర్హులైన కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.

# పద్మ పురస్కారాలకు నామినేషన్ల ఆహ్వానం

**-అర్హులైన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల్ :**
భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే 2027 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కారాలు (పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ) కోసం అర్హులైన వ్యక్తుల నుంచి నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలి పారు. దేశానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించిన అసాధారణ ప్రతిభావంతులను పద్మ పురస్కారాలకు సిఫారసు చేయాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు గుర్తింపు పొందని ప్రతిభా వంతులు, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వ్యక్తులు, మహిళా సాధికారత, బాలల సంక్షేమం, సామాజిక సేవ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజినీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని కూడా పద్మ పురస్కారాలకు పరిగణనలోకి తీసుకుంటారని కలెక్టర్ వెల్లడించారు. 2026 జూలై 15లోగా నామినేషన్లను నిర్దేశిత ఫార్మా ట్లో పూర్తి వివరాలతో, అభ్యర్థి చేసిన విశిష్ట సేవల వివ రణాత్మక కథనంతో ఆన్లైన్లో సమర్పించాలని సూచించారు. పద్మ పురస్కారాలకు సంబంధించిన మార్గదర్శకాలు, దరఖాస్తు విధానం అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే జిల్లాకు చెందిన అర్హులైన వ్యక్తులు లేదా వారి పేర్లను సిఫారసు చేయదలచిన వారు పూర్తి వివరాలతో కూడిన



ప్రతిపాదనలను జూలై 15, 2026లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.

# ఆర్టీసీ ఆదాయ వృద్ధే లక్ష్యంగా కృషి చేయాలి...

**-చెంగిచెర్ల డిపో ఉద్యోగులకు డీఆర్ఎం మహేష్ కుమార్ పిలుపు**
**-అధిక ఆదాయం సాధించిన కండక్టర్లు,ఇంధనం ఆదా చేసిన డ్రైవర్లకు ఘన సన్మానం**

**చెంగిచెర్ల**
ఆర్టీసీ సంస్థను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసి అధిక ఆదాయం సమకూర్చాలని సికింద్రాబాద్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మహేష్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం చెంగిచెర్ల ఆర్టీసీ డిపోను ఆకస్మి కంగా సందర్శించిన ఆయన డిపో కార్యకలా పాలను క్షుణ్ణంగా పరిశీలించి, కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో సమావేశమైన మహేష్ కుమార్ వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధితో పాటు కుటుంబ సంక్షేమాన్ని కూడా కాపాడుకోగలరని



సూచించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. డిపోలో నిర్వహించిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో అధిక ఆదాయం తీసుకువచ్చిన కం డక్టర్లు, ఇంధనాన్ని ఆదా చేసిన డ్రైవర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి నగదు బహుమతులు అం దజేశా రు. ఉద్యోగుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిం చడం సంస్థ పురోగతికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నా రు. సమిష్టి కృషి, టీమ్వర్క్తో చెంగిచెర్ల డిపోను రాష్ట్రం లోని అన్ని డిపోల కంటే అత్యధిక ఆదాయం సాధించే ఆదర్శ డిపోగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాం క్షించారు.






ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్ స్వాతి, అసి స్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానిక్) సత్తయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ లక్ష్మీ కళ్యాణి డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మి, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్, ఎండిఎం వివరాలను 10 గంటల లోపు ఆప్ లోడ్ చేయాలి

**మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్**

**అన్నపురెడ్డిపల్లి :**
అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఉన్న అన్ని విద్యాసంస్థల ప్రధానోపాధ్యా యుల సమావేశం శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికా రి ఉండేటి ఆనందకుమార్, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖలో వస్తున్న మార్పులను గురిం చి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మండల



విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్, ఎం డి ఎం లను సంబంధిత యాప్లలో ఉదయం 10 గం టల లోపే నమోదు చేయాలని తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయుల హాజరును కూడా తప్పకుండా నమోదు చేసుకోవాలని, సెలవు వివరాలను ముందుగా నమోదు చేయాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల నమో దు, నిలకడ స్థాయి పెంచాలని అన్నపురెడ్డిపల్లి



కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంగోతు వెంకటేశ్వ రరావు, అన్నారు. ఈసారి బేస్ లైన్ టెస్ట్ ఆన్లైన్లో నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయు డు కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని వివరించడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మసూద్ అందించిన సేవలు చిరస్మరణీయం

- కొత్తగూడెం పట్టణం ఒక ఉత్తమనాయకున్ని కోల్పోయింది
- బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం**
సీనియర్ కాంగ్రెస్ నాయకులు మసూద్ మృతి కొత్తగూడెం పట్టణ ప్రజలకు తీరని లోటని, పట్టణ ప్రజలకు ఆయన అందించిన సేవలు ఎల్లప్పుడూ స్మరణీయంగా ఉంటాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన కొత్తగూడెం పట్టణం, గణేష్ బస్తీకి చెందిన షేక్ మసూద్ పార్థివ దేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం రూపంలో ఒక ఉత్తమ నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. పార్టీలకు అతీతంగా నివాళులర్పించిన ఆయన, ఇద్దరు పిల్లలున్న మసూద్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా, ప్రస్తుతం మసూద్ భార్య జయంతి మసూద్ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 54వ డివిజన్ కార్పొరేటర్గా కొనసాగుతున్నారు. నివాళులరించినవారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, నాయకులు ఎండి యూసుఫ్, పల్లపోతు సాయి,పి సత్యనారాయణచారి, నయీమ్ ఖురేషి, ఇర్ఫాన్, ధన్ రాజ్, అస్మత్, ఇమ్రాన్ తదితరులు వున్నారు.

# జాహిద్ నగర్‌లో రూ.27 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

**-పనులను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్ :**
బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని జాహిద్ నగర్‌లో పిస్తా హౌస్ నుంచి విజ్ఞాన్ స్కూల్ వరకు సుమారు రూ. 27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాహిద్ నగర్‌కు సీసీ రోడ్డు మంజూరు కావడం సంతోషకరమని, కాలనీ ప్రజల సమక్షంలో పనులను ప్రారంభించామని తెలిపారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జీహెచ్ఎంసీ అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో జాహిద్ నగర్ ప్రజలతో పాటు పిస్తా హౌస్ నుంచి బ్యాంక్ కాలనీ, బోడుప్పల్, చంగిచెర్ల, మేడిపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందని తెలిపారు. పనుల సమయంలో తాత్కాలిక అసౌకర్యం కలిగినా ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఫరూక్, ఒబేద్, రవి వర్మ, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్ బంటి గౌడ్, జాహిద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సాయి టవర్స్, మాక్ టవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ లలితకళాతోరణానికి పూర్వ వైభవం తీసుకురావాలి

**-జిల్లా సాహితీ కళావేదిక అధ్యక్షులు శంకర్ గౌడ్**

**వనపర్తి :**
వనపర్తి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ లలితకళా తోరణం భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని సాహితీ, కళా, యోగా, కరాటే రంగాల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, యోగా గురువు ఓంకార్, స్వర్ణముఖి ఆర్ట్స్ అకాడమీకి చెందిన నీరజాదేవి, కరాటే మాస్టర్ శేఖర్‌లు కలిసి మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌కు, వార్డు కౌన్సిలర్ బ్రహ్మకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో వారు పేర్కొన్న వివరాల ప్రకారం, గతంలో ఎన్టీఆర్ లలితకళాతోరణం భవనంలో సాహిత్య కార్యక్రమాలు, కూచిపూడి నృత్య శిక్షణ, యోగా, కరాటే, సంగీత కార్యక్రమాలు, వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడేవని తెలిపారు. అయితే గత ఎనిమిదేళ్లుగా ఆ భవనంలోని గదులను మున్సిపాలిటీకి చెందిన పాత సామగ్రి, బ్లీచింగ్ పౌడర్ సంచులు, సున్నం సంచులు తదితర వస్తువుల నిల్వ కేంద్రంగా ఉపయోగిస్తుండటంతో కళా, సాహిత్య, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల లలితకళాతోరణం భవనంలో ఉన్న మున్సిపాలిటీ సామగ్రిని వెంటనే తొలగించి, ఆ భవనాన్ని తిరిగి సాహితీ, కళా, యోగా, కరాటేతో పాటు ఇతర సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అందుబాటులోకి తీసుకురావాలని వారు మున్సిపల్ అధికారులను కోరారు.అవసరమైతే దీనిని దినపత్రికల్లో వచ్చే రెండు కాలమ్ వార్త శైలిలో లేదా ఫోటో క్యాప్షన్‌తో సహా కూడా సిద్ధం చేసి ఇవ్వగలను.



# కోయల్‌కార్ మస్తాన్ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ :**
వేములవాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోయల్‌కార్ మస్తాన్ నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోయల్‌కార్ మస్తాన్, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గృహంలో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎద్దండి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని కోయల్‌కార్ మస్తాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశ వేడుక ఆధ్యాత్మిక, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా బిషప్ దుగ్గింపూడి విజయపాల్ పట్టాభిషేక మహోత్సవం

**హనుమకొండ :**
వరంగల్ 4వ బిషప్ గా దుగ్గింపూడి విజయ్ పాల్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాజీపేట లోని కేథడ్రిల్ చర్చ్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం వందలాది మంది కేథలిక్ విశ్వాసుల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఢిల్లీ, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, బళ్లారి సహా వివిధ ప్రాంతాల నుంచి బిషప్ లు విచ్చేశారు. వారి మధ్య బిషప్ గా దుగ్గింపూడి విజయ్ పాల్ పట్టాభిషేకం పొందారు. అంతకుముందు నూతన బిషప్ హౌస్ ను ప్రారంభించారు. కాగా ఇంతకాలం వరంగల్ డయాసిస్ బిషప్ గా సేవలందించిన ఉడుముల బాల స్థానంలో ఈ ఏడాది మే 9న 14వ లియో పోప్ విజయ్ పాల్ ను నూతనంగా నియమించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్చ్ బిషప్ అంటోనీ పూల, విశాఖపట్నం అర్చ్ బిషప్ ఉడుముల బాల, శ్రీకాకుళం బిషప్ రాయరాల విజయ్ కుమార్, ఏలూరు బిషప్ జయరావు పొలిమేర, ఇతర బిషప్ ల సమక్షంలో విజయ్ పాల్ కు ఉంగరం, కిరీటం, దండం ను అందించారు. 14వ లియో పోప్ నుంచి వచ్చిన అధికార నియామక పత్రాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ డయాసిస్ ను నూతన బిషప్ విజయ్ పాల్ విశ్వాసం, ఐక్యత దిశగా నడిపించాలన్నారు. ఓరుగల్లు అంటేనే విప్లవాత్మకమైన ఉక్కు సంకల్పం గల ప్రాంతమని అన్నారు. ఓరుగల్లు పీఠం సంగర్వంగా ఉండేందుకు ఉడుముల బాల కృషి చేశారన్నారు. వరంగల్ పీఠాధిపతిగా నమ్మకంగా సేవ చేస్తానని, తనపై ఉంచిన విశ్వాసాన్ని జీవితాంతం వరకు నిలబెట్టుకుంటానని వరంగల్ బిషప్ దుగ్గింపూడి విజయ్ పాల్ అన్నారు. పట్టాభిషేకం అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతమైన ప్రేమ గల దేవుడికి కృతజ్ఞతగా ఉండాలనేది తన ధ్యేయం అని పేర్కొన్నారు. తనను వరంగల్ డయాసిస్ 4వ పీఠాధిపతిగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తన ప్రతిభకు గుర్తింపు కాదన్నారు. వరంగల్ పీఠం అనంతమైన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. క్రీస్తు తన విజయంగా, సువార్త ధ్యేయంగా ముందుకు సాగుతామని చెప్పారు. యాజకులు, విశ్వాసులు, మఠవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఆన్నారు. నూతన బిషప్ విజయ్ పాల్ ను ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే లు సన్మానించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్, కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎర్ర ప్రియాంకఅనిల్, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పీఠాధిపత్యంలో వరంగల్ మెత్రాసనం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, సమాజానికి శాంతి, సామరస్యం, మానవతా విలువలను చాటిచెప్పేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.





# ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఇండ్ల కూల్చివేతలా

**పేదలు గూడు కోసం ఉద్యమించేది కమ్యూనిస్టులే**

**గుండ్ల సింగారం వంటా వార్పులో పాల్గొన్న చాడ,తక్కళ్ళపల్లి**

**హనుమకొండ :**
పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే వారి గూడును కూల్చివేయడం దుర్మార్గమని, ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్ల కూల్చివేతలేనా అని సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరిధిలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇండ్ల కూల్చివేత జరిగిన విశ్రమించకుండా ఇండ్ల స్థలాలు, గూడు కోసం పేదలు చేపట్టిన భూపోరాటంలో వంటా-వార్పు కార్యక్రమానికి సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి, తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేదలకు భూములు, గృహ వసతి కోసం కమ్యూనిస్టులే నిరంతరం పోరాడుతున్నారని గుర్తుచేశారు. నిరుపేదలు ఎంతో ఆశతో కాంగ్రెస్కు ఓట్లేసి గెలిపిస్తే, నేడు వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేతలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని అన్నారు. హనుమకొండ గుండ్ల సింగారంలో సర్వే నెంబర్లు 174,175లలో నేడు చెరువు శిఖం భూమి లేనే లేదని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు 1360 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ళుగా అక్కడ పేదలు సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని అన్నారు. గుండ్ల సింగారంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం మొండివైఖరి వీడకపోతే కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భూపోరాటాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వుట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, మునిగాల బిక్షపతి, గ్రామ పెద్దలు గాదె మొగిలి, జన్ను కృష్ణ, సిపిఐ నాయకులు మాలోత్ శంకర్ నాయక్, గుంటి రాజేందర్, పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, తాటికొండ ప్రశాంత్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటి రజిత, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భూపోరాట కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# బీచుపల్లి శ్రీఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ

**గద్వాల్ :**
మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని శుక్రవారం సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థానం ఈవో పురెందర్, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించిన ఆమె స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం



# విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి:సీపీఎం డిమాండ్

**గద్వాల్ :**
జిల్లాలో ప్రభుత్వ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ఐటీఐ విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై సర్వే నిర్వహించి వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలోని విద్యాసంస్థల పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు.విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడిచినా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫార్ములు, వర్క్‌బుక్స్ పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నాన్-టీచింగ్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు, క్రీడా మైదానాల లేమి, అదనపు తరగతి గదుల కొరత వంటి సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లా కేంద్రంలోని బాలసదన్ భవనం నిర్మాణం దశాబ్ద కాలంగా పూర్తికాకపోవడం ఆందోళన కలిగిస్తోందని, ఎప్పుడు ప్రారంభిస్తారో కూడా స్పష్టత లేదన్నారు. అలాగే 2011లో ప్రారంభమైన గద్వాల్ ఐటీఐకి నూతన భవన నిర్మాణం కోసం రూ.4.19 కోట్లు మంజూరైనా ఇప్పటివరకు నిర్మాణ పనులు పూర్తి కాలేదని విమర్శించారు.ప్రభుత్వం, అధికార యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో విద్యా వ్యవస్థ వెనుకబడుతోందని ఆరోపించిన వెంకటస్వామి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న అన్ని విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co